**02-01-2021 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం**

**"మధురమైన పిల్లలూ - తండ్రి శ్రీమతానికి రిగార్డ్ (గౌరవం) ఇవ్వడమంటే ఎప్పుడూ మురళీని మిస్ చేయకపోవడం, ప్రతి ఆజ్ఞను పాలన చేయడం"**

**ప్రశ్న:-** పిల్లలైన మిమ్మల్ని ఒకవేళ ఎవరైనా మీరు రాజీగా-ఖుషీగా (సంతుష్టంగా-సంతోషంగా) ఉన్నారా అని అడిగితే మీరు నషాతో ఏమని జవాబు చెప్పాలి?

**జవాబు:-** పరబ్రహ్మంలో నివసించే వారి గురించి చింత ఉండేది, వారు లభించేశారు, ఇంకేమి కావాలి, పొందాల్సినది పొందేశాము..... అని చెప్పండి. ఈశ్వరీయ పిల్లలైన మీకు ఏ విషయం గురించి చింత లేదు. తండ్రి మిమ్మల్ని తమవారిగా చేసుకున్నారు, మీపై కిరీటము పెట్టారు, మరిక ఏ విషయము గురించి చింతించాలి.

**ఓంశాంతి**. బాబా - తండ్రి కూడా, టీచర్ కూడా, సుప్రీమ్ గురువు కూడా అని పిల్లల బుద్ధిలో తప్పకుండా ఉంటుంది, ఈ స్మృతిలోనే తప్పకుండా ఉంటారు అని తండ్రి అర్థం చేయిస్తారు. ఈ స్మృతిని ఎప్పుడూ ఎవ్వరూ నేర్పించలేరు కూడా. తండ్రియే కల్ప-కల్పము వచ్చి నేర్పిస్తారు. వారే జ్ఞాన సాగరుడు, పతితపావనుడు కూడా. వారు తండ్రి కూడా, టీచర్ కూడా, గురువు కూడా. ఎప్పుడైతే జ్ఞానం యొక్క మూడవ నేత్రం లభించిందో, అప్పుడు ఇది అర్థం చేసుకోవడం జరుగుతుంది. పిల్లలు అర్థం చేసుకునే ఉంటారు కానీ తండ్రినే మర్చిపోతారు కావున టీచర్ మరియు గురువు ఎలా గుర్తుకొస్తారు. మాయ చాలా శక్తివంతమైనది, మూడు రూపాలలోనూ తండ్రి మహిమ ఉన్నా కూడా ముగ్గురినీ మరపింపజేస్తుంది, అది అంతటి శక్తివంతమైనది. బాబా, మేము మర్చిపోతున్నామని పిల్లలు కూడా వ్రాస్తారు. మాయ అంతటి శక్తివంతమైనది. డ్రామానుసారంగా ఇది చాలా సహజమైనది. ఇటువంటివారు ఎప్పుడూ, ఎవ్వరూ ఉండలేరని పిల్లలకు తెలుసు. వారే తండ్రి, టీచర్, సద్గురువు. ఇది పూర్తిగా సత్యము, ఇందులో వ్యర్థ ప్రలాపాలు మొదలైన విషయాలేవీ లేవు. దీన్ని లోలోపల అర్థం చేసుకోవాలి కదా! కానీ మాయ మరపింపజేస్తుంది. మేము ఓడిపోతున్నాము అని అంటారు, మరి అలా అయితే అడుగడుగులోనూ పదమాలు ఎలా ఉంటాయి. దేవతలకే పద్మము గుర్తును చూపిస్తారు. అందరికీ చూపించలేరు. ఇది ఈశ్వరుని చదువు, మనుష్యులది కాదు. ఇది ఎప్పుడూ మనుష్యుల చదువు కాజాలదు. దేవతల మహిమ జరుగుతుంది కానీ ఉన్నతాతి ఉన్నతమైనవారు ఒక్క తండ్రియే. వారికి ఇంకే గొప్పతనము ఉంది, నేడు గాడిద చాకిరి, రేపు రాజరికము. ఇప్పుడు మీరు ఈ విధంగా (లక్ష్మీ-నారాయణులుగా) అయ్యేందుకు పురుషార్థము చేస్తున్నారు. ఈ పురుషార్థంలో చాలా మంది ఫెయిల్ అవుతారని మీకు తెలుసు. ఎంతమంది అయితే కల్పక్రితం పాస్ అయ్యారో, అంతమందే చదువుకుంటారు. వాస్తవానికి జ్ఞానం చాలా సహజమైనది కానీ మాయ మరపింపజేస్తుంది. మీ చార్టు వ్రాయండి అని తండ్రి అంటారు కానీ వ్రాయలేకపోతారు. ఎంతవరకని వ్రాస్తారు. ఒకవేళ ఎవరైనా వ్రాసినా కూడా - రెండు గంటలు స్మృతిలో ఉన్నామా అని పరిశీలిస్తారు. ఇది కూడా తండ్రి శ్రీమతాన్ని అమలులోకి తీసుకొస్తారో, వారికే తెలుస్తుంది. పాపం వీరికి సిగ్గు కలుగుతుందేమో అని తండ్రి భావిస్తారు. లేదంటే శ్రీమతాన్ని అమలులోకి తీసుకురావాలి. కానీ రెండు శాతం మంది కష్టం మీద చార్టు వ్రాస్తారు. పిల్లలకు శ్రీమతంపై అంత గౌరవం లేదు. మురళీ లభిస్తున్నా కూడా చదవరు. బాబా చెప్తున్నది సత్యము, మేము మురళీయే చదవకపోతే ఇతరులకు ఏం అర్థం చేయిస్తాము అని వారి మనసుకు తప్పకుండా అనిపిస్తుంది.

(స్మృతియాత్ర) ఓం శాంతి. ఆత్మిక తండ్రి ఆత్మిక పిల్లలకు అర్థం చేయిస్తారు. తప్పకుండా మేము

ఆత్మలము, మమ్మల్ని పరమపిత పరమాత్మ చదివిస్తున్నారని పిల్లలకు తెలుసు. వారు ఇంకా ఏమంటారు? నన్ను స్మృతి చేసినట్లయితే మీరు స్వర్గానికి యజమానులుగా అవుతారు. ఇందులో తండ్రి కూడా వచ్చేసారు, చదువు మరియు చదువును చదివించేవారు కూడా వచ్చేసారు. సద్గతిదాత కూడా వచ్చేసారు. కొన్ని పదాలలోనే మొత్తం జ్ఞానమంతా వచ్చేస్తుంది. దీన్ని రివైజ్ చేసుకునేందుకు మీరిక్కడకు వస్తారు. తండ్రి కూడా ఇదే అర్థం చేయిస్తారు ఎందుకంటే మేము మర్చిపోతున్నామని మీరు స్వయంగా అంటారు, అందుకే రివైజ్ చేసుకునేందుకు ఇక్కడికి వస్తారు. ఇక్కడ ఉంటున్నా కూడా కొంతమందికి రివిజన్ జరగదు. వారి భాగ్యంలో లేదు. పురుషార్థమైతే తండ్రి చేయిస్తారు. పురుషార్థము చేయించేవారు ఒక్క తండ్రి మాత్రమే. ఇందులో ఎవ్వరికీ విశేష పాలన కూడా జరగదు. అలాగే స్పెషల్ చదువు కూడా ఏమీ లేదు. ఆ చదువులో స్పెషల్ గా చదువుకునేందుకు టీచర్ ను పిలుస్తారు. వీరైతే భాగ్యం తయారుచేసేందుకు అందరినీ చదివిస్తారు. ఒక్కొక్కరినీ విడిగా ఎంతవరకని చదివిస్తారు. ఎంతమంది పిల్లలున్నారు. ఆ చదువులో ఎవరైనా గొప్ప వ్యక్తుల పిల్లలుంటే వారిని స్పెషల్ గా చదివిస్తారు. వీరు డల్ గా ఉన్నారని టీచరుకు తెలుసు, అందుకే వారిని స్కాలర్షిప్ కు యోగ్యునిగా తయారుచేస్తారు. ఈ తండ్రి అలా చెయ్యరు. ఇక్కడైతే అందరినీ ఏకరసంగా చదివిస్తారు. అది టీచరు ఎక్స్ ట్రా పురుషార్థం చేయించినట్లు అయ్యింది. వీరైతే ఎవ్వరికీ వేరుగా ఎక్స్ ట్రా పురుషార్థం చేయించరు. ఎక్స్ ట్రా పురుషార్థమంటేనే మాస్టారు కొంత కృప చూపించడము. ఈ విధంగా డబ్బు తీసుకుంటారు, ప్రత్యేకంగా టైమ్ ఇచ్చి చదివిస్తారు, దానితో వారు బాగా చదివి తెలివైనవారిగా అవుతారు. ఇక్కడైతే ఎక్కువగా చదివే విషయమేమీ లేదు. ఈ విషయమే కొత్తది. ఒకే మహామంత్రం ఇస్తారు - ''మన్మనాభవ''. స్మృతి ద్వారా ఏమి జరుగుతుంది అనేది మీకు తెలుసు. తండ్రియే పతిత-పావనుడు. వారిని స్మృతి చేస్తేనే పావనంగా అవుతామని మీకు తెలుసు.

ఇప్పుడు పిల్లలైన మీకు జ్ఞానం ఉంది, ఎంతగా స్మృతి చేస్తారో అంతగా పావనంగా అవుతారు. తక్కువగా స్మృతి చేస్తే తక్కువగా పావనంగా అవుతారు. ఇది పిల్లలైన మీ పురుషార్థంపై ఆధారపడి ఉంది. అనంతమైన తండ్రిని స్మృతి చేయడం ద్వారా మనము ఈ (లక్ష్మీ-నారాయణులుగా) తయారవ్వాలి. వారి మహిమ గురించి అయితే ప్రతి ఒక్కరికీ తెలుసు. మీరు పుణ్యాత్ములు, మేము పాపాత్ములము అని కూడా అంటారు. అనేక మందిరాలు తయారై ఉన్నాయి. అక్కడికి అందరూ ఏం చేసేందుకు వెళ్తారు? దర్శనంతో లాభమైతే ఏమీ ఉండదు. ఒకరినొకరు చూసుకొని వెళ్ళిపోతారు. కేవలం దర్శనం చేసుకునేందుకు వెళ్తారు. ఫలానావారు యాత్రకు వెళ్తున్నారు, నేను కూడా వెళ్తాను. దీనితో ఏమవుతుంది? ఏమీ అవ్వదు. పిల్లలైన మీరు కూడా యాత్రలు చేశారు. ఎలాగైతే వేరే పండుగలు జరుపుకుంటారో, అలాగే యాత్రను కూడా ఒక పండుగగా భావిస్తారు. ఇప్పుడు మీరు స్మృతియాత్రను కూడా ఒక పండుగగా భావిస్తారు. మీరు స్మృతియాత్రలో ఉంటారు. పదం కూడా ఒక్కటే, అదే మన్మనాభవ. మీ ఈ యాత్ర అనాది అయినది. ఈ యాత్రలను మేము అనాదిగా చేస్తూ వచ్చామని వారు కూడా అంటారు కానీ మేము కల్ప-కల్పము ఈ యాత్ర చేస్తామని మీరిప్పుడు జ్ఞాన సహితంగా చెప్తారు. తండ్రియే వచ్చి ఈ యాత్రను నేర్పిస్తారు. వారు నాలుగు ధామాల యాత్రను జన్మ జన్మలూ చేస్తారు. నన్ను స్మృతి చేసినట్లయితే మీరు పావనంగా అవుతారని ఈ అనంతమైన తండ్రి అంటారు. యాత్ర ద్వారా మీరు పావనంగా అవుతారని ఈ విధంగా ఎవ్వరూ ఎప్పుడూ చెప్పరు. మనుష్యులు యాత్రలకు వెళ్ళినప్పుడు ఆ సమయంలో వారు పావనంగా ఉంటారు, ఈ రోజుల్లోనైతే అక్కడ కూడా అశుద్ధత ఉంటుంది, పావనంగా ఉండడం లేదు. ఈ ఆత్మిక యాత్ర గురించైతే ఎవ్వరికీ తెలియదు. ఈ స్మృతి యాత్ర సత్యమైనదని మీకిప్పుడు తండ్రి తెలియజేసారు. ఆ యాత్రల్లో తిరిగి వచ్చేందుకు వెళ్తారు కానీ ఎలా ఉన్నవారు అలాగే ఉంటారు. అలా తిరుగుతూనే ఉంటారు. ఎలాగైతే వాస్కోడిగామా సృష్టిని చుట్టి వచ్చారో, అలా ఇక్కడ కూడా చుట్టి వస్తారు కదా. నలువైపులా ప్రదక్షిణ చేసాము, అయినా కూడా ప్రతి క్షణం దూరంగానే ఉన్నాము అని పాట కూడా ఉంది కదా. భక్తి మార్గంలో ఎవ్వరూ వారితో

కల్పించలేరు. భగవంతుడు ఎవ్వరికీ లభించలేదు. భగవంతుడి నుండి దూరంగానే ఉన్నారు. చుట్టూ తిరిగి ఇంటికి వచ్చి మళ్ళీ పంచ వికారాలలో చిక్కుకుంటారు. ఆ యాత్రలన్నీ అసత్యమైనవి. ఇది తండ్రి వచ్చిన పురుషోత్తమ సంగమయుగమని ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు. తండ్రి వచ్చి ఉన్నారని ఒకానొక రోజు అందరూ తెలుసుకుంటారు. భగవంతుడు ఆఖరికి లభిస్తారు, కానీ ఎలా? ఇదైతే ఎవ్వరికీ తెలియదు. మేము శ్రీమతంపై ఈ భారతదేశాన్ని మళ్ళీ స్వర్గంగా తయారు చేస్తున్నామని మధురాతి-మధురమైన పిల్లలకు తెలుసు. మీరు భారతదేశం పేరే తీసుకుంటారు. ఆ సమయంలో వేరే ధర్మాలేవీ ఉండదు. మొత్తం విశ్వమంతా పవిత్రంగా అయిపోతుంది. ఇప్పుడైతే అనేక ధర్మాలున్నాయి. తండ్రి వచ్చి మీకు మొత్తం వృక్షం యొక్క జ్ఞానాన్ని వినిపిస్తారు. మీరే దేవతలుగా ఉండేవారు, మళ్ళీ మీరే క్షత్రియులుగా, వైశ్యులుగా, శూద్రులుగా అయ్యారని మీకు స్మృతినిప్పిస్తారు. ఇప్పుడు మీరే బ్రాహ్మణులుగా అయ్యారు. ఈ హం సో అర్థాన్ని తండ్రి ఎంత సహజంగా అర్థం చేయిస్తారు. ఓం అనగా నేను ఆత్మను, మళ్ళీ ఆత్మనైన నేనే ఈ విధంగా చక్రంలో తిరుగుతాను. వారు ఆత్మనైన నేనే పరమాత్మ, పరమాత్మయే ఆత్మనైన నేను అని అనేస్తారు. హం సో యొక్క అర్థం యథార్థంగా తెలిసినవారు ఒక్కరు కూడా లేరు. కనుక ఈ మంత్రం ఏదైతే ఉందో, దీనిని ప్రతిక్షణం గుర్తుంచుకోవాలని తండ్రి చెప్తారు. చక్రం బుద్ధిలో లేకపోతే చక్రవర్తీ రాజుగా ఎలా అవుతారు? ఇప్పుడు ఆత్మలైన మనము బ్రాహ్మణులము, మళ్ళీ మనమే దేవతలుగా అవుతాము. ఈ విషయాన్ని మీరు ఎవరినైనా వెళ్ళి అడగండి, ఎవ్వరూ చెప్పరు. వారికైతే 84 జన్మల అర్థం కూడా తెలియదు. భారతదేశ ఉన్నతి మరియు పతనము గాయనం చేయబడింది. ఇది సరైనదే. సతోప్రధానము, సతో, రజో, తమో, సూర్యవంశీ, చంద్రవంశీ, వైశ్యవంశీ..... ఇప్పుడు పిల్లలైన మీకు అన్నీ తెలిసిపోయాయి. బీజరూపుడైన తండ్రినే జ్ఞానసాగరుడని అంటారు. వారు ఈ చక్రంలోకి రారు. జీవాత్మలమైన మనమే పరమాత్మగా అయిపోతామని కాదు. తండ్రి తమ సమానంగా నాలెడ్జ్ ఫుల్ గా తయారుచేస్తారు, అంతేకానీ తమ సమానంగా గాడ్ గా తయారుచెయ్యరు. ఈ విషయాలను చాలా బాగా అర్థం చేసుకోవాలి, అప్పుడే బుద్ధిలో చక్రం తిరగగలదు, దానికి స్వదర్శన చక్రమని పేరు పెట్టారు. మనము ఈ 84 జన్మల చక్రంలోకి ఎలా వస్తాము అనేది మీరు బుద్ధితో అర్థం చేసుకోగలరు. ఇందులో అన్నీ వచ్చేస్తాయి. సమయము కూడా వస్తుంది, వర్ణాలు కూడా వచ్చేస్తాయి, వంశావళి కూడా వచ్చేస్తుంది.

ఇప్పుడు పిల్లలైన మీ బుద్ధిలో ఈ జ్ఞానమంతా ఉండాలి. జ్ఞానము ద్వారానే ఉన్నత పదవి లభిస్తుంది. జ్ఞానమున్నట్లయితే ఇతరులకు కూడా ఇస్తారు. ఇక్కడ మీచేత ప్రశ్నాపత్రాలు మొదలైనవేవీ నింపించడం జరగదు. ఆ స్కూళ్ళలో అయితే పరీక్షలు జరిగినప్పుడు, విదేశాల నుండి ప్రశ్నాపత్రాలు వస్తాయి. ఎవరైతే విదేశాల్లో చదువుకుంటూ ఉంటారో, వారికైతే అక్కడే రిజల్టు వెలువడుతూ ఉండవచ్చు. వారిలో కూడా ఎవరైనా గొప్ప ఎడ్యుకేషన్ అథారిటీ ఉన్నట్లయితే, వారు పేపర్లను చెక్ చేస్తూ ఉండవచ్చు. మీ పేపర్లను ఎవరు చెక్ చేస్తారు? మీరే స్వయంగా చేసుకుంటారు. స్వయాన్ని ఎలా కావాలనుకుంటే అలా తయారుచేసుకోండి. పురుషార్థంతో ఏ పదవి కావాలనుకుంటే, ఆ పదవిని తండ్రి నుండి తీసుకోండి. ప్రదర్శిని మొదలైనవాటిలో పిల్లలు, మీరు ఏమవుతారు అని అడుగుతూ ఉంటారు కదా. దేవతగా అవుతారా, బ్యారిస్టర్ గా అవుతారా..... ఏమవుతారు? ఎంతగా తండ్రిని స్మృతి చేస్తారో, సేవ చేస్తారో అంతగా ఫలము లభిస్తుంది. ఎవరైతే తండ్రిని బాగా స్మృతి చేస్తారో, వారు మేము సేవ కూడా చెయ్యాలని భావిస్తారు. ప్రజలను తయారు చేసుకోవాలి కదా! ఈ రాజధాని స్థాపన అవుతుంది కావున అక్కడ అందరూ కావాలి. అక్కడ మంత్రులు ఉండరు. ఎవరికైతే తెలివి తక్కువగా ఉంటుందో, వారికి మంత్రుల అవసరముంటుంది. మీకు అక్కడ సలహాల అవసరం ఉండదు. బాబా వద్దకు సలహాలు తీసుకునేందుకు వస్తారు - ధనం ఏమి చెయ్యాలి? వ్యాపారం ఎలా చెయ్యాలి? అని స్థూల విషయాల గురించి సలహాలు అడుగుతారు. ఈ ప్రాపంచిక విషయాలను తండ్రి వద్దకు తీసుకురావద్దని బాబా అంటారు. అయితే, నిరుత్సాహపడకుండా ఉండేందుకు ఏదో ఒకటి ఊరట కలిగించేందుకు చెప్పేస్తారు.

ఇది నా వ్యాపారమేమీ కాదు. మీకు మార్గం తెలియజేయడమే నా ఈశ్వరీయ వ్యాపారము. మీరు విశ్వానికి యాజమానులుగా ఎలా అవుతారు? మీకు శ్రీమతం లభించింది. మిగిలినవన్నీ ఆసురీ మతాలు. సత్యయుగంలోనిది శ్రీమతమని అంటారు. కలియుగంలో ఆసురీ మతము ఉంటుంది. అది ఉన్నదే సుఖధామము. మీరు సంతుష్టంగా-సంతోషంగా ఉన్నారా? ఆరోగ్యం బాగుందా? అని అక్కడ ఈ విధంగా కూడా అడగరు. ఈ మాటలు అక్కడ ఉండవు. ఏ కష్టమూ లేదు కదా? సంతుష్టంగా-సంతోషంగా ఉన్నారా? అని ఇక్కడ అడగడం జరుగుతుంది. ఇందులో కూడా చాలా విషయాలు వచ్చేస్తాయి. అక్కడ అలా అడిగేందుకు దుఃఖమే ఉండదు. ఇక్కడ ఉన్నదే దుఃఖమయ ప్రపంచము. వాస్తవానికి మిమ్మల్ని ఎవ్వరూ అడగలేరు. మాయ పడవేసేదే అయినా తండ్రి అయితే లభించారు కదా. మీరు క్షేమ సమాచారాలు అడుగుతున్నారా అని మీరు అంటారు! మేము ఈశ్వరుని పిల్లలము, మమ్మల్ని క్షేమ సమాచారాలేమి అడుగుతారు. పరబ్రహ్మంలో నివసించే తండ్రి గురించి చింత ఉండేది, వారు లభించేశారు, ఇక మాకు చింత ఏముంది! మనము ఎవరి పిల్లలము అన్నది సదా గుర్తుంచుకోవాలి. ఎప్పుడైతే మేము పావనంగా అయిపోతామో, అప్పుడు యుద్ధం ప్రారంభమవుతుంది అనే జ్ఞానం కూడా బుద్ధిలో ఉంది. మరి ఎప్పుడైనా ఎవరైనా మిమ్మల్ని మీరు సంతుష్టంగా-సంతోషంగా ఉన్నారా అని అడిగితే, మేము సదా సంతుష్టంగా-సంతోషంగా ఉన్నామని చెప్పండి. అనారోగ్యంగా ఉన్నా కూడా తండ్రి స్మృతిలో ఉంటారు. మీరు స్వర్గంలో కన్నా ఇక్కడే సంతుష్టంగా-సంతోషంగా ఉంటారు. స్వర్గం యొక్క రాజ్యాధికారాన్నిచ్చే తండ్రి లభించినప్పుడు, వారు మమ్మల్ని ఇంత యోగ్యులుగా చేస్తున్నప్పుడు, ఇక మాకు చింత ఏముంది! ఈశ్వరుని పిల్లలకు చింత ఏముంది! అక్కడ దేవతలకు కూడా చింత ఉండదు, దేవతల పైన ఈశ్వరుడున్నారు, మరి ఈశ్వరుని పిల్లలకు ఏ చింత ఉండగలదు. బాబా మనల్ని చదివిస్తారు. బాబా మన టీచరు, సద్గురువు. బాబా మనపై కిరీటం పెడుతున్నారు, మనము కిరీటధారులుగా అవుతున్నాము. మనకు విశ్వకిరీటం ఎలా లభిస్తుంది అనేది మీకు తెలుసు. తండ్రి కిరీటం పెట్టరు. సత్యయుగంలో తండ్రి తమ కిరీటాన్ని తమ పిల్లలపై పెడతారని కూడా మీకు తెలుసు, వారిని ఇంగ్లీషులో క్రౌన్ ప్రిన్స్ అని అంటారు. ఇక్కడ ఎప్పటివరకైతే తండ్రి కిరీటము కొడుకుకు లభించదో, అప్పటివరకు తండ్రి ఎప్పుడు మరణిస్తాడా, ఎప్పుడా ఆ కిరీటం నా తలపైకి వస్తుందా అని పిల్లలకు ఉత్కంఠత ఉంటుంది. యువరాజు నుండి మహారాజుగా అవ్వాలనే ఆశ ఉంటుంది. అక్కడైతే ఇటువంటి విషయమేదీ ఉండదు. నియమానుసారంగా తమ సమయానికి తండ్రి పిల్లలకు కిరీటమిచ్చి తాను పక్కకు తప్పుకుంటారు. అక్కడ వానప్రస్థము గురించిన చర్చ ఉండదు. మహళ్ళు మొదలైనవి నిర్మించి పిల్లలకు ఇస్తారు, ఆశలన్నీ పూర్తయిపోతాయి. సత్యయుగంలో సుఖమే సుఖముంటుందని మీరు అర్థం చేసుకోగలరు. మీరు అక్కడికి వెళ్ళినప్పుడే అన్ని సుఖాలనూ ప్రాక్టికల్ గా పొందుతారు. స్వర్గంలో ఏముంటుంది, ఒక శరీరాన్ని వదిలి మళ్ళీ ఎక్కడకు వెళ్తారు అన్నది మీకే తెలుసు. ఇప్పుడు తండ్రి మిమ్మల్ని ప్రాక్టికల్ గా చదివిస్తున్నారు. మనము నిజంగానే స్వర్గములోకి వెళ్తామని మీకు తెలుసు. మేము స్వర్గములోకి వెళ్తామని వారంటారు కానీ స్వర్గమని దేనినంటారో కూడా వారికి తెలియదు. జన్మ జన్మాంతరాలుగా ఈ అజ్ఞానపు విషయాలను వింటూ వచ్చారు, ఇప్పుడు తండ్రి మీకు సత్యమైన విషయాలను వినిపిస్తారు. అచ్ఛా.

మధురాతి మధురమైన ఆత్మిక పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సదా సంతుష్టంగా-సంతోషంగా ఉండేందుకు తండ్రి స్మృతిలో ఉండాలి. చదువు ద్వారా మీపై మీరే

రాజ్య కిరీటాన్ని పెట్టుకోవాలి.

2. శ్రీమతంపై భారతదేశాన్ని స్వర్గంగా తయారుచేసే సేవ చెయ్యాలి. సదా శ్రీమతానికి రిగార్డ్ ఇవ్వాలి (గౌరవమునివ్వాలి).

**వరదానము:-** కనెక్షన్ మరియు రిలేషన్ ద్వారా మనసా శక్తి యొక్క ప్రత్యక్ష ప్రమాణమును చూసే సూక్ష్మ సేవాధారీ భవ

ఏ విధంగా వాణి శక్తి లేక కర్మ శక్తి యొక్క ప్రత్యక్ష ప్రమాణము కనిపిస్తుందో, అదే విధంగా అన్నింటికన్నా శక్తివంతమైన సైలెన్స్ శక్తి యొక్క ప్రత్యక్ష ప్రమాణమును చూసేందుకు బాప్ దాదాలతో నిరంతరం క్లియర్ కనెక్షన్ మరియు రిలేషన్ ఉండాలి, దీనిసే యోగబలమని అంటారు. ఇటువంటి యోగబలము గల ఆత్మలు స్థూలంగా దూరంగా ఉండే ఆత్మలకు సమ్ముఖము యొక్క అనుభవాన్ని చేయించగలరు. ఆత్మలను ఆహ్వానించి వారిని పరివర్తన చేయగలరు. ఇదే సూక్ష్మమైన సేవ, దీనికోసం ఏకాగ్రతా శక్తిని పెంచండి.

**స్లోగన్:-** తమ సర్వ ఖజానాలను సఫలం చేసుకునేవారే మహాదానీ ఆత్మలు.